తెలుగు దినపత్రిక

# సిద్దిపేట పవర్

ప్రతిక్షణం ప్రజల పక్షం

విలేకరులు కావలెను

తెలుగు రాష్ట్రాల నుండి విడుదలవుతున్న
సంచలన సమాచార దినపత్రిక 'సిద్ధిపేట పవర్' తెలుగు దినపత్రికలో
పనిచేయుటకు అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్ లు ఆర్సి ఇంచార్జ్ లు కావలెను

ఆసక్తి ఉన్నవారు వెంటనే సంప్రదించండి

ఫోన్ : 9866338848

www.siddipetpower.com

ఆదివారం 09-03-2025 ఎడిటర్ : తుక్కోజు గణేష్ బాబు సంపుటి 01 సంచిక 49 వెల : 06 రూ

# రాజకీయాలొద్దు.. రైతులకు నీళ్లివ్వండి



**- ఎండిన పంటలను పరిశీలించిన మాజీమంత్రి మనవడు నిమ్మ నిఖిల్ రెడ్డి**

సిద్ధిపేట పవర్ దినపత్రిక: తపస్ పల్లి రిజర్వాయర్లలోకి నీటిని విడుదల చేసి రైతంగాన్ని ఆదుకోవాలని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీమంత్రి నిమ్మ రాజారెడ్డి మనవడు నిమ్మ నిఖిల్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వనికి విజ్ఞప్తి చేశారు. నిఖిల్ రెడ్డి శనివారం మండలంలోని ఆకునూరు గ్రామంలో ఎండిన వరి పొలాలను రైతులతో కలిసి పొలాల వద్దకు వెళ్లి వారి సమస్యలు అడిగి తెలుసుకొని ఓదార్చారు. ఈ సందర్భంగా నిఖిల్ రెడ్డి మాట్లాడుతూ.. పంటలను నమ్ముకున్న రైతుకు కన్నీరే మిగులుతుంన్నాయని పంట పొలాలకు నీరు లేక ఎండుతున్నయని ఆవేదన వ్యక్తం చేశారు. నీళ్లందకా రైతులు గోస పడుతున్నాప్పటికి నాయకులు పట్టించుకోరా అని ప్రశ్నించారు. రాజకీయాలొద్దు.. రైతులకు నీళ్లువ్వండి' అని నిఖిల్ రెడ్డి కోరారు. ఎనాడు ఇలాంటి కష్టాలు చూడలేదని పేర్కొన్నారు. ఎక్కడికి వెళ్లినా పంటలు ఎండిపోయి మూడు నెలల్లోనే రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. పంటలు ఎండుతుంటే పశువులను మేపుతున్నా నాయకులకు ప్రభుత్వానికి కనిపించడం లేదా అని ధ్వజమెత్తారు.





### కరువును ఎదుర్కొనేందుకే కాళేశ్వరం

ఇలాంటి కరువును ఎదుర్కొనేందుకే కాళేశ్వరం ప్రాజెక్టుకు రూపకల్పన చేసారని నిఖిల్ రెడ్డి తెలిపారు. ఇంత మంచి ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని తెలిపారు. ఇప్పటికైనా రైతులు, ప్రజలు పడుతున్న ఇబ్బందుల గురించి ఆలోచన చేయాలనీ సూచించారు. లేదంటే ముందు ముందు సాగు, తాగునీటికి కూడా ప్రజలు ఇబ్బందిపడాల్సి వస్తుందన్నారు. ఇప్పటికైనా రైతుల గోడు పట్టించుకుని తపస్ పల్లి రిజర్వాయర్లలోకి నీటిని విడుదల చేసి రైతంగాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని నిఖిల్ రెడ్డి వేడుకున్నారు.

# మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దుతాం

- మహిళలు రాణించాలంటే చదువుకోవాలన్న రేవంత్ రెడ్డి
- మహిళలకు అనేక పథకాలు అమలు చేస్తున్నట్లు వెల్లడి
- అవకాశం ఇస్తే మహిళలు నిరూపించుకుంటారని వ్యాఖ్య



అదానీ, అంబానీలతో పోటీపడేలా మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దుతామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మహిళలు రాణించాలంటే చదువుకోవాలని ఆయన పేర్కొన్నారు. కోఠిలోని చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీలో నూతన భవన నిర్మాణాలకు, చారిత్రక కట్టడాల పునరుద్ధరణ పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఐలమ్మ యూనివర్సిటీ విద్యార్థినులు అంతర్జాతీయ స్థాయి విశ్వవిద్యాలయాలతో పోటీ పడాలని ఆకాంక్షించారు. మహిళలకు అవకాశం లభిస్తే వారు తమ సామర్థ్యాన్ని నిరూపించుకుంటారని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం అనేక పథకాలను అమలు చేస్తోందని, స్వయం సహాయక సంఘాల ద్వారా 100 ఎలక్ట్రిక్ బస్సులను కొనుగోలు చేసి ఆర్టీసీకి అందిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వానికి సోలార్ విద్యుత్ సరఫరా చేసే విధంగా మహిళా సంఘాలతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఆయన వెల్లడించారు.

# పదేళ్లలో మహిళల భద్రతకు ప్రాధాన్యతనిచ్చాం

- క్రూరమైన నేరాల్లో మరణశిక్షను విధించేలా చట్టాలను సవరించామన్న మోదీ
- మహిళల నేతృత్వంలో దేశం అభివృద్ధి పథంలో పయనిస్తోందన్న ప్రధాన మంత్రి
- మహిళలు గ్రామీణ ప్రాంతాల ఆత్మగా అభివర్ణించిన నరేంద్ర మోదీ

నా సోషల్ మీడియా ఖాతాల నిర్వహణను మహిళలకు అప్పగిస్తా

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా విజేతలకు మరోసారి మోదీ గుడ్ న్యూస్

2020లో ఏడుగురు మహిళలకు తన సోషల్ మీడియా ఖాతాల అప్పగింత

సోషల్ మీడియాలో లక్షలాది మంది ఫాలోవర్స్ ఉన్న నేతల్లో

తమ ప్రభుత్వం మహిళల భద్రతకు ప్రాధాన్యతను ఇచ్చిందని, అందుకే అత్యాచారం వంటి క్రూరమైన నేరాల్లో మరణశిక్షను విధించేలా చట్టాలను సవరించామని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గుజరాత్‌లోని నవసారిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, మహిళల నేతృత్వంలో దేశం అభివృద్ధి పథంలో పయనిస్తోందని అన్నారు. అమ్మాయిలు ఆలస్యంగా ఇంటికి వస్తే తల్లిదండ్రులు ప్రశ్నిస్తుంటారని, కానీ అబ్బాయిల విషయంలోనూ అలాగే ప్రశ్నించాలని వ్యాఖ్యానించారు. మహిళల భద్రతకు ప్రాధాన్యతను ఇచ్చి, నిబంధనలు, చట్టాలను మార్చామని నరేంద్ర మోదీ అన్నారు. గ్రామీణ ప్రాంత మహిళలకు మరింత సాధికారత కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. దేశ ఆత్మ గ్రామీణ ప్రాంతాల్లో ఉందని గాంధీ చెప్పారని, మహిళలు మన గ్రామీణ ప్రాంతాలకు ఆత్మగా భావిస్తున్నానని అన్నారు. ముస్లిం మహిళల జీవితాలను నిలబెట్టేందుకు ట్రిపుల్ తలాక్‌కు వ్యతిరేకంగా చట్టం తీసుకువచ్చామని గుర్తు చేశారు. మహిళల సారథ్యంలో ఎన్నో సంస్థలు విజయవంతంగా నడుస్తున్నాయని ఆయన అన్నారు. కోట్లాది మంది తల్లులు, సోదరీమణుల ఆశీర్వాదం కలిగిన తాను ప్రపంచంలోనే అత్యంత ధనికుడినని వ్యాఖ్యానించారు.



# మహిళా దినోత్సవం సందర్భంగా సన్మానించిన రూరల్ సీఐ





సిద్ధిపేట పవర్ దినపత్రిక: మహిళా దినోత్సవం సందర్భంగా సిద్దిపేట రూరల్ సర్కిల్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న రూరల్ ఎస్ఐ అపూర్వ రెడ్డి, ఏఎస్ఐ పరమేశ్వరి, మహిళ సిబ్బంది తార, మమత, లను శాలువాతో ఘనంగా సన్మానించి చిరు కానుకలు అందజేసి స్వీట్స్ పంచి మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను, చిన్నకోడూర్ ఎస్ఐ బాలకృష్ణ, రాజగోపాలపేట ఎస్ఐ ఆసిఫ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళల భాగస్వామ్యంతోనే తెలంగాణ ప్రగతి



హైదరాబాద్: ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర మహిళలకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా స్త్రీశక్తి ని కొనియాడారు. కుటుంబ వ్యవస్థను ముందుకు నడపడంలో మహిళల త్యాగం మహోన్నతమైనదన్నారు. దేశ సంపదను సృష్టించడంలో పౌరులుగా వారి పాత్ర గొప్పదన్నారు. ఎన్నో కష్టాలను అధిగమిస్తూ పురుషుడితో సమానంగా నేటి సమాజంలో స్త్రీ పోశిస్తున్న పాత్ర అమోఘమని తెలిపారు. అవకాశాలిస్తే అబల సబలగా నిరూపించుకుంటుందన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలి

**- సిద్దిపేటలో త్వరలోనే నామినేటెడ్ పోస్టులను భర్తీ చేస్తాం**

**- కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి**

**- ఏఐసీసీ కార్యదర్శి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ విశ్వనాథన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ**



సిద్ధిపేట పవర్ దినపత్రిక: స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా ఎలా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని ఏఐసీసీ కార్యదర్శి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ విశ్వనాథన్ అన్నారు. హైదారాబాద్ లో శనివారం ఏఐసీసీ కార్యదర్శి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ విశ్వనాథన్ ను సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోకి వచ్చిన తర్వాత అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని విశ్వనాథన్ సూచించినట్లు తెలిపారు. సిద్ధిపేట నియోజకవర్గంలోని మండల కేంద్రాలు గ్రామాల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిధులు మంజూరు చేశారని అన్నారు. దానితో పాటు సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ యొక్క పరిస్థితులను కూడా తన దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. సిద్ధిపేటలో కాంగ్రెస్ పార్టీ మరింతగా పనిచేయాలంటే నామినేటెడ్ పదవులు త్వరలోనే పూర్తి చేయాలని విశ్వనాథన్ దృష్టికి తీసుకెళ్లినట్లు అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం కృషి చేస్తున్న వారికి కష్ట కాలంలో వాటిని విడవకుండా నమ్ముకుని కష్టపడి పని చేసిన కార్యకర్తలను అధిష్టానం గుర్తిస్తుందని అన్నారు. కార్యకర్తలు నాయకులకు ఏదైనా సమస్య ఉంటే కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో సంప్రదించాలని అన్నారు.

# సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయం లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**- అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ మహిళ నాయకుల ను ఘనంగా సన్మానించిన సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ**

**- కాంగ్రెస్ ప్రభుత్వం లో సంక్షేమ పథకాలలో మహిళ ల అభివృద్ధి కి పెద్ద పీట చసిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ**



సిద్ధిపేట పవర్ దినపత్రిక: సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయం లో జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిథి గా సిద్ధిపేట నియోజకవర్గ ఇంచార్జి గౌ పూజల హరికృష్ణ గారు పాల్గొని వారికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ మహిళ నాయకులను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్బంగా నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ మాట్లాడు తు కాంగ్రెస్ రేవంత్ అన్న ప్రభుత్వం మహిళా సాధికారత కోసం కృషి చేస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాలలో పురుషుల తో సమానంగా అవకాశాలు కల్పించి మహిళా ల అభివృద్ధి కోసం కృషి చేస్తుందని స్థానిక సంస్థల ఎన్నికల లో వారికి పెద్ద ఎత్తున రిజర్వేషన్ లు కల్పిస్తారని మరియు కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఉచిత బస్సు ప్రయాణం గాని గ్యాస్ సగం ధరకే అందించడం మరియు డ్వాక్రా గ్రూప్ ల ద్వారా వారిని కోటేశ్వరాలుగా చేయడం కాంగ్రెస్ రేవంత్ అన్న ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు ఎక్కడైతో స్త్రీ ని గౌరవిస్తామో ఎక్కడైతో స్త్రీ ని పూజిస్తామో అక్కడ దేవతలు ఉంటారని స్త్రీ లేకపోతే జననం లేదు స్త్రీ లేకపోతే సృష్టి లేదు అని ప్రతి పురుషుని ఎదుగుదల లో స్త్రీ పాత్ర ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు ముద్దం లక్ష్మి,నంగునూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు తప్పట శంకర్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు వాహబ్,%అంబఱ% జిల్లా అధ్యక్షులు అజమాత్,కాంగ్రెస్ జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి మంద వనజ. కాంగ్రెస్ మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పెరెట్ల సంతోష. కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, సత్యనారాయణ, కవిత, శారద, రజని, సన తదితరులు పాల్గొన్నారు.

# రెండు మండలాల మధ్య సాగునీటి పంచాయితీ

**- ఎల్డీ10 కు గండి**

**- రైతుల పక్షాన నంగునూరు మండల బిఆర్ఎస్ నాయకుల పోరాటం**



సిద్ధిపేట పవర్ నంగునూరు మండలం మార్చి 08: రంగనాయక సాగర్ కుడి కాలువ నుంచి నంగునూరు మండలానికి ఎల్డీ10 కాలువ ద్వారా సరఫరా చేసే సాగు నీటిని ధూల్ మిట్ట మండలోని గ్రామాలకు తరలించేందుకు అధికారులు చేస్తున్న ప్రయత్నాన్ని శనివారం నంగునూరు మండలానికి చెందిన బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో రైతులు అడ్డుకున్నారు. ధూల్ మిట్ట మండలానికి చెందిన కమలాయ పల్లి, దానం పల్లి గ్రామాలకు చెందిన రైతులు అక్కడికి చేరుకోవడంతో తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. నంగునూరు మండలంలోని గ్రామాలకు రంగనాయక సాగర్ కుడి కాలువ నుంచి ఎల్డీ10 కాలువ ద్వారా సాగు నీరు సరఫరా అవుతోంది. మండలంలోని తిమ్మాయిపల్లి నాగరాజు పల్లి గ్రామాల మధ్య ఈ కాల్వ ఎత్తు ప్రదేశం ఉంది. దీంతో కాల్వలో దానం పల్లి, కమలాయ పల్లి గ్రామాల మధ్య పైపులైన్ నిర్మించారు. ఈ పైపులైను ద్వారా సాగు నీరు నాగరాజు పల్లి చెరువు, నంగునూరులోని పెద్ద చెరువు, మైసమ్మ చెరువు, చౌడు చెరువు, అక్కెనపల్లి పెద్ద(మోయ తుమ్మెద) వాగులోకి పారుతుంది. దేవాదుల ప్రాజెక్టు నీటిని తపాసు పల్లి రిజర్వాయర్ నుంచి కమలాయ పల్లి చెరువులోకి సాగునీటిని సరఫరా చేసే 3డీ కాలువ దానం పల్లి, కమలాయ పల్లి గ్రామాల మధ్య నుంచి వెళ్ళుతుంది. ఈ 3డీ రంగనాయక సాగర్ కుడి కాలువ నుంచి వచ్చే ఎల్డీ10 కాల్వకు సమీపంలో ఉంతుంది. తపాస్ పల్లి రిజర్వాయర్ నుంచి 3డీ కాలువ ద్వారా కొంతకాలంగా సాగు నీటి సరఫరా నిలిచిపోయింది. దీంతో దూల్మిట్ట మండలంలోని గ్రామాలలో పొలాలకు సాగునీరు అందడం లేదు. దీంతో పంటలు ఎండిపోతున్నాయి. దీనిని దృష్టిలో పెట్టుకుని





దానం పల్లి, కమలాయ పల్లి గ్రామాల మధ్య ఉన్న ఎల్డీ10 కాల్వ పైపులైనుకు గండి పెట్టి 3డీ కాలువలోకి సాగునీటిని మళ్లించే పనులను అధికారులు శనివారం చేపట్టారు. విషయం తెలుసుకున్న నంగునూరు మండల బీఆర్ఎస్ నేతలు, రైతులు అక్కడికి చేరుకొని అడ్డుకున్నారు. దూల్ మిట్ట మండలానికి చెందిన రైతులు అక్కడికి చేరుకోవడంతో రెండు మండలాల రైతుల మధ్య తీవ్రస్థాయిలో తోపులాట జరిగింది. ప్రభుత్వం అందిస్తున్న సాగు నీటిని తాము అనవసరంగా వాడుకోవడం లేదనీ, తమ పంటలు ఎండిపోకుండా కాపాడేందుకు సాగునీటిని సరఫరా చేయాలని అడుగుతున్నామని, తామూ రైతులమేనని దూల్మిట్ట మండల రైతులు నంగునూరు మండల నాయకులతో వాదించారు. దీంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. పోలీసులు అక్కడికి చేరుకొని ఇరువర్గాలను చెదరగొట్టారు. ప్రభుత్వ ఆదేశాల మేరకే ఎల్డీ10 కాలువ నుండి డి3 కాల్వకు తాత్కాలికంగా సాగు నీటిని తరలిస్తున్నటు నీటి పారుదల శాఖ ఏఈ రాజు వివరించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పనులను చేపట్టినట్లు పేర్కొన్నారు. దీంతో నంగునూరు మండలం నాయకులు అక్కడి నుంచి వెళ్లిపోయారు. పనులు కొనసాగుతున్న కొనసాగిస్తున్నట్లు నీటి పారుదల శాఖ అధికారులు తెలిపారు.

# కోర్టు ధిక్కారణకు పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకోవాలి

**- కౌన్సిల్ ఫర్ సిటిజెన్ రైట్స్**




సిద్దిపేట: హై కోర్టు ఆర్డర్ ని దిక్కరించిన సిద్దిపేట పురపాలిక టౌన్ ప్లాన్ అధికారులపై చర్యలు తీసుకోవలని కౌన్సిల్ ఫర్ సిటీజెన్ రైట్స్ సంస్థ రాష్ట్ర కార్యదర్శి గుండ్ల శివ చంద్రం డిమాండ్ చేశారు. శనివారం సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిద్దిపేట మండలం లోని వై జంక్షన్ వద్ద అక్రమంగ నిర్మిస్తున్న నిర్మానం పై హై ఇచ్చిన ఆర్డర్ ను మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి దేవరాజ్ పేడ చెవిన పెట్టారని ఆరోపించారు. ఎన్నిసార్లు ఆయనకు మాట్లాడుదాం అని ఫోన్ చేసిన కనీసం ఫోన్ కూడా లిఫ్ట్ చేయడం లేదని మండిపడ్డారు. సిద్దిపేట మున్సిపల అవినీతి రాజ్యమేలుతుందని అన్నారు. కోర్టు ఆర్డర్ దిక్కారనే కాకుండా సీసీఆర్ సంస్థ నుండి పదుల సంఖ్యలో ఆర్ టి ఐ చట్టం ద్వారా రికార్డు వెరిఫికేషన్ కొరకు దరఖాస్తూ చేస్తే ఇప్పటివరకు ఎలాంటి అనుమతులు ఇవ్వలేదన్నారు. అసలు సహా చట్టం అమలు ఉందా అన్న అంజమానం వస్తుందన్నారు. ఇప్పటికైనా అధికారులు మేల్కొని సిద్దిపేట లో అక్రమ నిర్మాణాలను ఆపలని ఆర్ టి ఐ ధరఖాస్తులకు అనుమతి ఇవాళన్నారు. మున్సిపల్ కార్యలయంలో జరుగుతున్న అవినీతిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశం సీసీఆర్ సభ్యులు తుమ్మ రాజు,గుండు రవితేజ,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్ లో మొత్తం (3073) కేసులు పరిష్కరించబడినాయి

**- పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్**



సిద్ధిపేట పవర్ దినపత్రిక: ఈ సందర్భంగా కమిషనర్ మేడమ్ గారు మాట్లాడుతూ పోలీస్ అధికారులు, కోర్టు సిబ్బంది గత 15 రోజుల నుండి కేసులలో ఉన్న కక్షిదారులను స్వయంగా కలిసి రాజీ మార్గం రాజ మార్గమని, లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని, మరియు ఇరు వర్గాలకు న్యాయం జరుగుతుందని అవగాహన కల్పించినందున టార్గెట్ కు మించి కేసులు పరిష్కరించబడినాయి తెలిపారు. కేసుల పరిష్కారానికి కృషి రాష్ట్రంలో పదవ స్థానంలో నిలిచినందుకు జిల్లా పోలీస్ అధికారులను సిబ్బందిని కమిషనర్ అభినందించారు. త్వరలో కోర్టు సిబ్బందికి, ప్రతిరోజు మానిటర్ చేసిన ఎస్ఐ నరసింహారావు త్వరలో రివార్డ్స్ అందజేస్తామని తెలిపారు.